క్లుప్తంగా

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



రితేష్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన విద్యార్థి గంగాధరి రితేష్ రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల గోదావరిఖనిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల కరస్పాండెంట్ సయిద్ అహ్మద్ తెలిపారు. జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్‌లో ఈనెల 16, 17, 18వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. హెచ్‌ఎం హకీంఖాన్, పీఈటీ తిరుపతి ఉన్నారు.

జూనియర్ కాలేజ్ ప్రహరీ కూల్చివేత



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్ చుట్టూ ఉన్న ప్రహరీని కాంట్రాక్టర్ కూల్చివేయించారు. శుక్రవారం సాయంత్రం సదరు కాంట్రాక్టర్ ప్రభుత్వం నుంచి అనుమతులు ఉన్నాయని ప్రహరీని కూల్చివేశారు. కానీ కలెక్టర్ కోయ శ్రీహర్ష మాత్రం శిథిలావస్థమైన రెండు భవనాలు కూల్చివేసేందుకు టెండర్ ఆహ్వానించినట్లు మాత్రం ఉత్తర్వుల్లో ఉంది. ప్రహరీని కూల్చివేయాలనే నిబంధనలు లేనప్పటికీ యథేచ్ఛగా గోడ కూల్చివేశారు. దీనిపై పాఠశాలల ఇంజినీరింగ్ అధికారి ప్రదీప్‌ను వివరణ కోరగా తాను ఇటీవలే బాధ్యతలు స్వీకరించాలని, పూర్తిస్థాయిలో రికార్డు చూసిన తర్వాతే చెప్తానన్నారు. హెచ్‌ఎం రత్నాకర్ రెడ్డి మాత్రం నూతన భవన నిర్మాణంలో ఎస్టిమేట్‌లో ఉందని, మళ్లీ నిర్మించి ఇస్తారని పేర్కొన్నారు. రహదారి దూరమవుతుందని కూల్చివేసినట్లు వాకర్స్ ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు విచారణ చేసి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అభివృద్ధి మరిచి.. ప్రతీకార రాజకీయాలా?

పెద్దపల్లిరూరల్: అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తారన్న ప్రజల ఆశలను పట్టించుకోకుండా.. ప్రతీకార రాజకీయాలకు పాల్పడడం ఏంటని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. పెద్దపల్లిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెద్దపల్లి ప్రాంతంలో తమకు గిట్టని వారిపై తప్పుడు కేసులు నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నారని ఇది సరైంది కాదన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నాయకులు కన్నం అంజయ్య, సంధ్యారాణి, పోచం, చక్రధర్‌రెడ్డి, సమ్మయ్య, సదానందం, శ్రీనివాసరావు, రవి పాల్గొన్నారు.

పెగడపల్లిలో గోపూజ



పూజలు చేస్తున్న భక్తులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లి పంచముఖాంజనేయ స్వామి ఆలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, ధర్మ ప్రచారక్ నరెడ్ల సదానందం నేతృత్వంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. నూతన వస్త్రాలతో పుష్పాలంకరణలతో, పసుపు కుంకుమలతో గోమాతను పూజించి ప్రదక్షిణలు చేశారు. పండిత పురోహితులు వల్లూరి మహేశ్‌శర్మ తీర్థ ప్రసాదాలు అందించారు. మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేశ్, గుడిపాటి మనోహర్‌రెడ్డి, జంగ తిరుపతిరెడ్డి, మూల రాజిరెడ్డి, పత్తి రంజిత్‌రెడ్డి, జంగ వనజ, లత, లక్ష్మి, మానస, రమేశ్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పూజారులు మహేశ్, రమేశ్, అభిలాష్, గూడ రమేశ్ శర్మ, శ్రవణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల కమిటీ చైర్మన్‌లు సత్యనారాయణ, పల్ల మురళి పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: ఉత్సవం సందర్భంగా ముస్తాబు



గోదావరిఖని: ఉట్టి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



జ్యోతినగర్: పీటీఎస్‌లో..



కాల్వశ్రీరాంపూర్: బస్టాండ్ చౌరస్తాలో..



గోదావరిఖనిటౌన్: ఉత్సవ విగ్రహం ఊరేగింపు



రామగుండం: శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ: శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

శ్రీకృష్ణాష్టమి వేడుకలు

గోదావరిఖని: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, ఆయన సతీమణి మనాలీఠాకూర్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ వేడుకల్లో పాల్గొన్నారు. గోదావరిఖని ఏసీపీ రమేశ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: కృష్ణాష్టమి ఉత్సవాలను మార్వాడీ సేవా సమాజ్‌కు చెందిన వారంతా ఉత్సవంగా జరుపుకున్నారు.

గోదావరిఖనిటౌన్: స్థానిక మార్కండేయకాలనీలోని శ్రీకృష్ణ దేవాలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవాలయంలోని గోసమేత శ్రీకృష్ణుడి విగ్రహం వద్ద అర్చకులు పూజలు చేశారు.

ఎలిగేడు: మండలంలోని పలు గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు.

జూలపల్లి: పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, కుమ్మరికుంట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, కోదండ రామాలయం, కాచాపూర్, వెంకట్రావుపల్లె వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గ్రామాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు.

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, ఉట్టికొట్టే వేడుకలు నిర్వహించారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్‌నగర్ ఏరియాలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టు జేఏసీ నాయకులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శనివారం జర్నలిస్టు జేఏసీ నాయకులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతో పాటు వినతిపత్రాన్ని అందజేశారు. ఏళ్ల కాలంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య పెండింగ్‌లోనే ఉంటోందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పెద్దపల్లి ప్రాంత జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు అందించాలని జేఏసీ నాయకులు కొట్టె సదానందం, రాజేందర్, గుడ్ల శ్రీనివాస్, ప్రకాశ్ తదితరులు కోరారు. ఈసందర్భంగా స్థలం ఉండి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారికి ఇళ్లు మంజూరు చేయడంతో పాటు నిర్మాణం కోసం తనవంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు తిరుపతి, కుమార్, గోపాల్, కిషన్, పవన్, లక్ష్మణ్, శంకర్, రంజిత్, సతీశ్‌రెడ్డి, సుధాకర్, చందర్, మధు, సాబీర్‌పాషా, లక్ష్మణ్, రాంబాబు, తిరుపతి, వెంకటేశ్, అంజి, సతీశ్, వంశీకృష్ణ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• పరబ్రహ్మానంద స్వామీజీ పర్యటన వాయిదా

జూలపల్లి: శ్రావణమాస ఏకాదశిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఈ నెల 18న పరబ్రహ్మానంద స్వామీజీ పర్యటన వాయిదా వేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే ఏకాదశి రుద్రాభిషేకం పూజలు వాయిదా వేసినట్లు ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్ పేర్కొన్నారు.

• గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

జ్యోతినగర్: ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి మేడిపల్లి గ్రామంలో గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు. మేడిపల్లికి చెందిన నీలం కార్తీక్ ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలను పోలీసులు గుర్తించారు. శుక్రవారం వ్యవసాయాధికారి ప్రకాష్‌తో కలిసి కార్తీక్ ఇంటిని తనిఖీ చేయడంతో గంజాయి మొక్కల పెంపకం వెలుగుచూసింది. 5 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

• పేకాటరాయుళ్ల అరెస్ట్

గోదావరిఖని: స్థానిక ఫైవింక్లయిన్ ఈద్గా వెనకాల చెట్ల పొదల్లో పేకాట స్థావరంపై దాడిచేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.1.06లక్షలు, 3 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

• నూతన కమిటీల నియామకం

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని సుభాష్ యూత్ అధ్యక్షుడిగా రేవల్లి శివ గౌరవ అధ్యక్షుడిగా మల్యాల రాంచంద్రంగౌడ్, ఉపాధ్యాక్షుడిగా డొంకెజ విజయ్, ప్రధాన కార్యదర్శులుగా పొన్నం రమేశ్, కంజుల రాజ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. కమాన్‌పూర్ రజక సంఘం అధ్యక్షుడిగా జంగపెల్లి వెంకటేశం, గౌవర అధ్యక్షుడిగా జంగపెల్లి కనకయ్య, ఉపాధ్యక్షుడిగా జంగపెల్లి ఎల్లయ్య, కమిటీ సభ్యులను నియమించారు.

• ఠాణాలో బీజేపీ నేతల ఫిర్యాదు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఫారస్ట్‌స్టీట్‌లో శుక్రవారం జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఎండీ నయ్యూర్ చెప్పులు వేసుకుని జాతీయ జెండా ఎగురవేసి అవమాన పర్చారంటూ శనివారం పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. జెండాను అవమానపర్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వేల్పుల రమేశ్, కావేటిరాజగోపాల్, సంపత్‌రావు, సతీశ్ కోరారు.

• చైతన్యపురి సమస్యలు తీర్చండి

మంథని: మున్సిపల్ పరిధిలోని చైతన్యపురి కాలనీలో నెలకొన్న సమస్యలు తీర్చాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ డిమాండ్ చేశారు. కాలనీని శనివారం ఆయన సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులు సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు. ఈసంపల్లి కొమురయ్య, సామల అశోక్, పార్వతి విష్ణు, కాల నీవాసులు ఉన్నారు.

• పరికిపండ్ల నరహరికి సన్మానం

జ్యోతినగర్: మధ్యప్రదేశ్ ఐ అండ్ పీఆర్ కమిషనర్ పరికిపండ్ల నరహరిని ఎన్టీపీసీ రామగుండం ప్రాంతం ఓబీసీ నాయకులు సన్మానించారు. హైదరాబాద్‌లో శనివారం ఆయనను హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ ఉపేందర్, సీఐటీయూ నాయకులు నరహరిరావు, మిట్టపల్లి రాజేందర్‌కుమార్, కొంకటి లక్ష్మణ్ కలిశారు. అనంతరం ఐఏఎస్ నరహరి పొందుపరిచిన ఓబీసీ పోరుబాట పుస్తకంపై సమీక్షించారు. ఓబీసీల ఐక్యత కోసం త్వరలో గోదావరిఖని ప్రాంతంలో సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు ఉపేందర్ పేర్కొన్నారు.

• మాజీ ప్రధాని వాజ్‌పేయ్ వర్ధంతి

పెద్దపల్లిరూరల్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతి శనివారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు శ్రీనివాసరావు, సదానందం, సమ్మయ్య, నర్సింగం, శ్రీనివాస్, సందీప్, దిలీప్, వంశీ, కరుణాకర్, వెంకటేశ్, రామ్మూర్తి పాల్గొన్నారు. పెద్దపల్లిలో జరిగిన కార్యక్రమంలో వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రధానిగా వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలను బీజేపీ నాయకులు చిలారపు పర్వతాలు, సంపత్‌రావు, రాజగోపాల్ స్మరించుకున్నారు.

• ఓబీసీల పోరుబాట పుస్తకావిష్కరణపై సమీక్ష

ధర్మారం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం ఓబీసీల పోరుబాట పుస్తకావిష్కరణపై ముందస్తుగా వివిధ కుల సంఘం నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ ఫౌండేషన్ ధర్మారం మండల అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ ఐఏఎస్ అధికారి నరహరి రచించిన ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్షపై చర్చించారు. 21న స్థానిక బుద్ధ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సమావేశంలో ఓబీసీ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు గందం మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నార చంద్రయ్య, నార సురేందర్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కుంట రాజు, వివిధ సంఘాల నాయకులు అమరపెల్లి నారాయణ, జీల్ల కనుకయ్య, పోసుదాసరి సంతోష్ పాల్గొన్నారు.

నెలరోజులైనా గుంతలు పూడ్చరేమి?



సీసీరోడ్డు పక్కనున్న గుంతలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17వ డివిజన్ సంతోష్ నగర్ ఏరియాలో సీసీరోడ్డు నిర్మించారు. కానీ రోడ్డుపక్కన ఏర్పడిన గుంతలు పూడ్చడం మరిచారు. గత నెలలో సంతోష్‌నగర్ ఏరియా శివారులో దాదాపు వంద మీటర్ల మేర సీసీరోడ్డు నిర్మించారు. రోడ్డు వెడల్పు కోసం ఇరువైపులా జేసీబీతో మట్టి తీశారు. సీసీరోడ్డు నిర్మించి నెలరోజులైనా రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన గుంతలు పూడ్చకపోవడంతో వర్షం నీటితో పాటు బురద నీరు గుంతల్లో నిలిచి ప్రమాదకరంగా మారాయి. గుంతల్లో నీరు నిలిచి దోమలు, ఈగలతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పందులు సైతం అందులో స్వైరవిహారం చేయడంతో దుర్వాసన వస్తోందంటున్నారు. రాత్రి సమయాల్లో రోడ్డుపై వచ్చే వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే సీసీరోడ్డు పక్కన ఉన్న గుంతలు పూడ్చివేయించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగు, వరదనీరు



కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లోని కొత్త బ్లాక్‌లో ఎస్టీపీ కోసం తవ్వి వదిలేసిన గొయ్యిలో భారీగా మురుగునీరు చేరింది. కాగా శనివారం కురిసిన భారీ వర్షానికి మురుగు నీటిలో కలిసిన వరద నీరంతా ఆస్పత్రి ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై పారుతోంది. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లతోపాటు ఆస్పత్రి మీదుగా ఫైర్‌స్టేషన్ వైపు ప్రయాణించే స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరదనీరంతా సమీప ఇళ్ల ఎదుట ఖాళీ స్థలాల్లోకి చేరి చెరువును తలపిస్తోందని, దీంతో దోమలు పెరిగి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పర్మినెంట్ కార్మికులను విస్మరిస్తున్నారు



మాట్లాడుతున్న జనగామ శ్రీనివాస్

గోదావరిఖని: డిప్యూటేషన్‌పై వచ్చిన కార్మికులకు ప్లేడేలు ఇస్తూ పర్మినెంట్ కార్మికులను విస్మరిస్తున్నారని ఐఎన్‌టీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్‌గౌడ్, సెక్రటరీ అరగంట కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ ఆర్జీ–1 ఏరియాలోని జీడీకే–5 ఓసీపీలో పర్మినెంట్ కార్మికులకు ప్లేడేలు ఇవ్వకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. డిప్యూటేషన్‌పై వచ్చిన వారికి గని మేనేజర్ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యం స్పందించి సంబంధిత అధికారులపై చర్య తీసుకుని కార్మికులకు న్యాయబద్ధంగా ప్లేడేలు, డ్యూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని పేర్కొన్నారు.



రామగుండం: పట్టణంలోని ప్రధాన డ్రైనేజీలో మురుగు నిండి సరఫరా నిలిచిపోయింది. దీంతో శ్రీభక్తాంజనేయస్వామి ఆలయం ప్రధాన రహదారి గిర్ని వీధి మార్గంలో మురుగునీరు ప్రధాన రహదారిపై పారుతోంది. దీంతో పాదచారులు కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. జగదాంబ సెంటర్ ఎదుట కాలనీలోకి డ్రైనేజీ నీరు పారుతూ జెన్‌కో క్వార్టర్‌లోకి చేరుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది స్పందించి ప్రధాన రహదారిపైకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



సప్తగిరికాలనీ డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని/జ్యోతినగర్: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. శనివారం సప్తగిరికాలనీ, మల్కాపూర్‌లోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. 'మీకు నేను ఉన్నాను.. అధైర్యపడకండి' అంటూ భరోసా కల్పించారు. ప్రధాన డ్రైనేజీలు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద పరిస్థితిని పరిశీలించారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభ్యున్నతి

రామగుండం: కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ అన్నారు. శనివారం అంతర్గాం మండలం కుందనపల్లి, పెద్దంపేట, రాయదండిలో కల్యాణలక్ష్మి చెక్కులు, ఫుడ్ సెక్యూరిటీ కార్డులు పంపిణీ చేశారు. తహశీల్దార్ రవీందర్, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపెల్లి తిరుపతి, మండల ఇన్‌చార్జీ పెండ్రు హన్మాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్‌ఎల్‌డీ త్వరగా నిర్మించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: ఆర్‌ఎఫ్‌సీఎల్ నుంచి వెలువడుతున్న వ్యర్థాలను శుద్ధి చేసేందుకు రూ.150కోట్లతో నిర్మిస్తున్న జెడ్‌ఎల్‌డీని త్వరగా నిర్మించాలని సీఈవో అలోక్ సింఘాల్‌కు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ వినతిపత్రం అందించారు. ప్రభావిత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి జీఎం చిలుక శ్రీనివాస్

గోదావరిఖని: భారీ యంత్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని ఆర్జీ–1 ఇన్‌చార్జి జీఎం చిలుక శ్రీనివాస్ సూచించారు. శనివారం ఆర్జీ–1 ఏరియా జీడీకే–5 ఓసీపీలో ఏర్పాటు చేసిన మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఉత్పత్తి ఉత్పాదకత పెంచేందుకు శావల్స్, డంపర్లు, డోజర్లు, పలు యంత్రాలు పూర్తిగంటలు వినియోగించుకోవాలన్నారు. గనిలో జరుగుతున్న ఉత్పత్తి, యంత్రాల పనితీరు, ఓఎంఎస్ తీరుపై ఎల్‌ఈడీ డిస్‌ప్లే ద్వారా కార్మికులకు వివరించారు. అధికారులు ఆంజనేయులు, రమేశ్, రమేశ్‌బాబు, అనిల్‌గబాలే, రవీందర్‌రెడ్డి, రాజన్న, పానుగోటి శ్రీనివాస్, పెరుమాళ్ల శ్రీనివాస్, ప్రభుదాస్, నాగరాజు పాల్గొన్నారు. దీనికి ముందు కార్మికులు, అధికారులు రక్షణ ప్రతిజ్ఞ చేశారు.

మాజీ ఎమ్మెల్యే 'గుజ్జుల' జన్మదిన వేడుకలు



వేడుకల్లో రామకృష్ణారెడ్డి, నాయకులు

పెద్దపల్లిరూరల్/ధర్మారం/సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన నివాసంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈసందర్భంగా గుజ్జులకు కందుల సంధ్యారాణి, నిర్మల, జంగ చక్రధర్‌రెడ్డి తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ధర్మారం మండల కేంద్రంలో అధ్యక్షుడు తీగుళ్ళ సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాల్వశ్రీరాంపూర్ బస్టాండ్ చౌరస్తాలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకుడు గూడెపు జనార్దన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల తదితరులు పాల్గొన్నారు. సుల్తానాబాద్‌లో రామకృష్ణారెడ్డిని గజమాలతో సన్మానించారు. కన్నం అంజయ్య, కదారి అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దు

పాలకుర్తి: మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని బసంత్‌నగర్ ఎస్సై స్వామి సూచించారు. బసంత్‌నగర్‌లోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ఆవరణలో శనివారం కార్మికులకు మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత బ్యాంక్‌ఖాతా వివరాలను ఎవరికీ చెప్పొద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఆన్‌లైన్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. ఏఎస్సై సత్యనారాయణ, కానిస్టేబుల్ మనీషాతో పాటు కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

మంథనిరూరల్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంథని ఎస్సై డి.రమేశ్ సూచించారు. మంథని మండలం ధర్మారం, విలోచవరం గ్రామాల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై శనివారం సాయంత్రం ఆయన అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఫోన్లలో వచ్చే లింక్‌లను ఓపెన్ చేయొద్దన్నారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి సేవించినా, అమ్మినా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఏఎస్ఐ మల్లయ్యతో పాటు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

పొత్కపల్లిలో అవగాహన సదస్సు

ఓదెల: మండలంలోని పొత్కపల్లిలో నషా ముక్త్ భారత్ అభియాన్–2025లో భాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా చేసినా, సాగుచేసినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.